ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 25.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియా సంక్షోభంపై చర్చించేందుకు ప్రభుత్వం పార్లమెంటు భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం ప్రస్తుతం కొనసాగుతోంది.

2. ప్రాంతీయ విమానయాన అనుసంధానాన్ని పటిష్టం చేసేందుకు 'మోడిఫైడ్ ఉడాన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం మరో పదేళ్ల వరకు పొడిగించింది.

3. రైతులకు ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

4. ఛత్తీస్‌గఢ్, రాయ్‌పూర్‌లో ఈరోజు 'ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్' మొదటి ఎడిషన్ ఘనంగా ప్రారంభమైంది.

**ALL PARTY MEETING**

పశ్చిమాసియా సంక్షోభంపై చర్చించేందుకు ప్రభుత్వం పార్లమెంటు భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం ప్రస్తుతం కొనసాగుతోంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ కీలక సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుతో పాటు జేడీయూ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఝా, రాజీవ్ రంజన్ సింగ్ పాల్గొన్నారు. కాంగ్రెస్ తరుపున ముకుల్ వాస్నిక్, తారిక్ అన్వర్,

సిపిఐ (ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, సమాజ్ వాదీ పార్టీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల వల్ల సముద్ర రవాణా మార్గాలకు ఆటంకం కలగడం, గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయ పౌరుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. పశ్చిమాసియా పరిస్థితులపై అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంటులో ప్రసంగించారు. ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా మధ్య నడుస్తున్న ఈ ఘర్షణ వల్ల తలెత్తే ప్రభావాలను ఎదుర్కొనేందుకు, ముఖ్యంగా ఇంధనం, ఎరువుల వంటి రంగాల్లో వ్యూహాలను రూపొందించడానికి ప్రభుత్వం 7 సాధికారిక బృందాలను ఏర్పాటు చేసినట్లు ప్రధానమంత్రి వెల్లడించారు.

NSD

**WEST ASIA**

పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాల నేపథ్యంలో, దేశంలో చమురు నిల్వలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. భారత్‌కు ప్రస్తుతం ఏడాదికి 26 కోట్ల టన్నుల ముడి చమురును శుద్ధి చేసే సామర్థ్యం ఉందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ...

S/B-SUJATA

NSD

**CABINET - early**

ప్రాంతీయ విమానయాన అనుసంధానాన్ని పటిష్టం చేసేందుకు 'మోడిఫైడ్ ఉడాన్' పథకాన్ని 2026-27 నుండి 2035-36 వరకు పదేళ్ల కాలానికి పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో దేశాభివృద్ధికి సంబంధించి అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరాలను వెల్లడిస్తూ... ఈ పథకం అమలు కోసం 28 వేల 840 కోట్ల

రూపాయల బడ్జెట్‌ను కేటాయించారని, దీని ద్వారా దేశ వ్యాప్తంగా ప్రస్తుతం అందుబాటులో లేని సుమారు 100 ఎయిర్‌స్ట్రిప్‌లను పూర్తిస్థాయి విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. దీంతో టైర్-2, టైర్-3 నగరాల్లో ఆర్థిక వృద్ధి, వాణిజ్యం, పర్యాటకం గణనీయంగా మెరుగుపడతాయని, సామాన్య పౌరులకు చౌకగా విమాన ప్రయాణం అందించడమే కాకుండా, కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య రక్షణకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని మంత్రి చెప్పారు

**బైట్ ... అశ్విని వైష్ణవ్**

అక్టోబర్ 2016లో ప్రారంభమైన ఉడాన్ పథకం ద్వారా ఇప్పటి వరకు 95 విమానాశ్రయాలు, హెలిపోర్టులు, వాటర్ ఏరో డ్రోమ్ ల మధ్య 663 రూట్లు అందుబాటులోకి వచ్చాయి.

NSD

## RIJIJU - PARLIAMENT HOLIDAY

వచ్చే శని, ఆదివారాలు పార్లమెంటు ఉభయ సభలకు సెలవు ఉంటుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. గతంలో బిజినెస్ అడ్వైజరీ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ఈ మార్పులు చేసినట్లు ఆయన లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రకటించారు. ప్రభుత్వానికి అత్యంత కీలకమైన ఆర్థిక బిల్లు - 2026 ఆమోదం పొందాల్సి ఉన్నందున, గతంలో వారాంతంలో కూడా సభలు నిర్వహించాలని భావించినట్లు మంత్రి తెలిపారు. అయితే, ఈరోజు లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లు 2026 మౌఖిక ఓటు ద్వారా విజయవంతంగా ఆమోదం పొందడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

NSD

## SHIVRAJ FERTILIZER

దేశంలో ఎరువుల కొరత లేదని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రైతులకు భరోసా ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతులకు ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా

చూస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కొంత సంక్షోభ పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు గోరఖ్‌పూర్‌లోని ప్రతాప్‌పూర్ ప్రాంతంలో జరిగిన మరో కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేశారు.

NSD

**LS - AI MISSION**

ఇండియా ఏఐ మిషన్ ద్వారా దేశీయంగా అత్యాధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. ఇండియా ఏఐ మిషన్‌కు సంబంధించిన తాజా పురోగతిపై కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో కీలక వివరాలను వెల్లడించింది. దేశంలో కృత్రిమ మేధ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చేపట్టిన ఈ మిషన్ కింద ఇప్పటి వరకు మొత్తం 190 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు మంత్రి ఒక లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

NSD

**SHEKHAWAT- CULTURE MoU**

భారతదేశపు సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన సంగీత సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తం చేసేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో 'యూట్యూబ్' సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ... భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, జానపద, గిరిజన సంగీతాన్ని ప్రపంచ వేదికపైకి తీసుకెళ్లడంలో ఈ చర్య ఒక కీలక ముందడుగని పేర్కొన్నారు.

**BYTE - GAJENDRA SINGH SHEKHAWAT**

NSD

**వందేమాతరం**

రేపటి నుండి దేశంలోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు ఆరు చరణాల పూర్తి జాతీయ గీతం 'వందేమాతరం'ను ప్రసారం చేయనున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జనవరి 28న జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు కేవలం 65 సెకన్ల రెండు చరణాలు మాత్రమే ప్రసారమవుతుండగా, ఇకపై 3 నిమిషాల 10 సెకన్ల పూర్తి వెర్షన్ వినిపించనుంది.

డెస్క్

**KHELO INDIA TRIBAL GAMES**

ఛత్తీస్‌గఢ్, రాయ్‌పూర్‌లో ఈ సాయంత్రం 'ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్' మొదటి ఎడిషన్ ఘనంగా ప్రారంభమైంది. ఏప్రిల్ 3వ తేదీ వరకు కొనసాగే ఈ క్రీడా పోటీల్లో మొత్తం ఏడు రకాల క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. గిరిజన ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, వారికి జాతీయ స్థాయి వేదికను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. వారం రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల గిరిజన క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు.

NSD

**SANJIO :: HC EP-I 25.03.2026**

**ALL PARTY MEETING**

The all party meeting convened by the government on the West Asia issue is underway in the Parliament House complex. Defence Minister Rajnath Singh is Chairing the meeting which is being attended by Union Home Minister Amit Shah, External Affairs Minister S Jaishankar, Petroleum Minister Hardeep Puri, Parliamentary Affairs Minister Kiren Rijiju, JDU Working President Sanjay Jha and Rajiv Ranjan (Lalan) Singh including other leaders. Congress leader Mukul Wasnik and Tariq Anwar, CPI (M) MP John Brittas and Samajwadi MP Dharmendra Yadav and other leaders of opposition parties are also present in the meeting. The meeting comes amid escalating tensions in West Asia, which have disrupted critical maritime corridors and raised concerns about the safety of Indian nationals in Gulf nations.

The all-party meeting follows Prime Minister Narendra Modi's address to Parliament on the situation in West Asia. In his statement in Parliament,

PM Modi said the government has constituted seven empowered groups to develop strategies on fuel, supply chains and fertilisers, among others, to mitigate the impact of the Iran-Israel-US conflict.
<><>**ANKIT/SANJEEV/MAIL/ 1739 HRS**

**SUJATA SHARMA**

The Government today said, the country has the capacity of refining 26 crore tonne crude oil and urged citizens to stop believing in rumours and avoid panic buying. Joint Secretary, Ministry of Petroleum and Natural Gas, Sujata Sharma said this while addressing an inter-ministerial briefing on recent developments in West Asia held today.

**[S/B-SUJATA-F-34 SECS]**

**SANJIO EP I 25.3.26**

**CABINET - early**

Union Cabinet today approved the launch and implementation of the Regional Connectivity Scheme - Modified UDAN for a period of ten years from 2026-27 to 2035-36 with a total outlay of 28,840 crore rupees. Briefing media after the Cabinet meeting in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said 100 airports will be developed from existing unserved airstrips to enhance regional connectivity. This will lead to enhanced regional air connectivity to underserved and unserved areas. It will also give boost to economic growth, trade and tourism in Tier-2 and Tier-3 cities and support affordable air travel for common citizens. This will also lead to improved emergency response and healthcare access in remote and hilly regions and greater viability and sustainability for regional aerodromes and airline operators.

**(S/B ASHWINI VAISHNAW)**

The original UDAN Scheme was launched in October 2016 with the objective of making air travel affordable and strengthening connectivity to Tier-2 and Tier-3 cities. Over nine years of implementation, 663 routes have been operationalised across 95 airports, heliports and water aerodromes.

Cabinet has approved the continuation of the Immigration, Visa, Foreigners Registration and Tracking (IVFRT) Scheme beyond 31 March, 2026 for a period of five year from 1st April, 2026 to 31st March,

2031 with budget outlay of 1800 crore rupees. The IVFRT platform seeks to interlink and optimize functions related to immigration, visa issuance and registration of foreigners in India. The core objective of the IVFRT is to modernize and upgrade immigration and visa services within a secure and integrated service delivery framework. It aims to facilitate legitimate travellers while strengthening national security. This project was approved by the Cabinet Committee on Economic Affairs on 13th May 2010 with a budget outlay of 1011 crore rupees and with project duration till September, 2014.

**<><>Vishnu/Ph/Suparna/1650 hrs**

**SANJIO :: HC EP-I 25.03.2026**
**SHIVRAJ FERTILIZER**

Union Agriculture and Rural Development Minister Shivraj Singh Chouhan today assured that there is no shortage of fertilizer in the country. Talking to media after attending a function in Gorakhpur city in Uttar Pradesh Agriculture Minister said that farmers will not be allowed to face any shortage. He said that there is a crisis, but under the leadership of Prime Minister Narendra Modi, every problem has been resolved. He also attended a function in Pratappur area of Gorakhpur and distributed kits to beneficiaries of different schemes.
<><>**SUSHIL CHANDRA TIWARI, LUCKNOW, MAIL, 1734 HRS**

**SANJIO EP I 25.3.26**
**SHEKHAWAT- CULTURE MoU**

Ministry of Culture today exchanged a Memorandum of Understanding (MoU) with Youtube in New Delhi. The MOU aims to leverage digital platforms to amplify India’s rich and diverse musical traditions worldwide. Speaking on the occasion, the Union Minister for Culture Gajendra Singh Shekhawat said that this initiative is a significant step towards preserving India’s cultural heritage and promoting traditional folk and tribal music on the global stage. The Minister said the initiative aligns with the vision of Prime Minister Narendra Modi of Vocal for Local and Local for Global, and seeks to showcase India’s traditions, heritage, and artistic legacy to international audiences. He highlighted that India’s cultural expressions, including its folk traditions and historical legacy, have the potential to strengthen the country’s global cultural presence through

sustained digital outreach.

**(BYTE - GAJENDRA SINGH SHEKHAWAT IN GNR MAIL)**

Mr Shekhawat lauded the role of YouTube in content creation and dissemination, noting that the platform has contributed significantly to the digital economy and has emerged as a means of employment and empowerment for a large number of creators. The Minister expressed confidence that the partnership will play a key role in promoting Indian folk and tribal music internationally, while also supporting artists and creators. He said the initiative will further strengthen India's position as a cultural partner to the world and contribute to the broader objective of global cultural outreach.

**(BYTE - GAJENDRA SINGH SHEKHAWAT IN GNR MAIL)**

**<><>AMAN/ROHAN/1651 HRS**

**SANJIO :: HC EPP 25.03.2026**

**RIJIJU - PARLIAMENT HOLIDAY**

Parliamentary Affairs Minister Kiren Rijiju has informed that both the Houses of Parliament will not meet on coming Saturday and Sunday as decided earlier in the Business Advisory Committee. Speaking in both the Rajya Sabha and the Lok Sabha, Mr Rijiju said, the passage of the Finance Bill was important for the government, hence, it had been decided that both the Houses will function on the weekend. The Minister said that Parliament will not meet tomorrow due to an official holiday. He said, the government business will be brought to the Rajya Sabha and Lok Sabha on Friday. He said that the private business scheduled to be taken up on Friday will be adjusted later.

**(Byte - Kiren Rijiju)**

The Lok Sabha today passed the Finance Bill 2026 by voice vote.

**<><>DIPENDRA/BHUPENDRA/ MAIL/ 1808**

**SANJIO :: HC EPP 25.03.2026**

**LS - AI MISSION**

The government has said that a total of 190 projects have been approved under the India AI Mission. Out of these 78 projects are with Government entities, 46 projects are with Startups and MSMEs, and 27 projects are with Researchers or academia. Minister of State for Electronics and Information Technology Jitin Prasada said this in a written reply to a question in Lok Sabha today. He informed that the government had

launched the India AI mission with an outlay of ten thousand 372 crore rupees for the development of the overall AI ecosystem in the country. The Minister said, under this mission, more than 38 thousand Graphics Processing Units for common compute facility have been onboarded through the AI compute portal, which are being provided to Indian start-ups and academia at an affordable rate. GPUs are highly advanced equipment and are primarily manufactured in one country.

**<><>DIPENDRA/ MAIL/ 1725 HRS**

**<><><>**

The first edition of the Khelo India Tribal Games will begin at Raipur in Chhattisgarh this evening. The games will continue till the 3rd of April, featuring events in seven sports disciplines.